రాగం :

తాళం :

రచన : బాలాంత్రపు రజనీకాంతరావు

సంగీతం : బాలాంత్రపు రజనీకాంతరావు

గానం : శ్రీరంగం గోపాలరత్నం

# 150. నను జూచి నవ్వేరే

ప॥ నను జూచీ నవ్వేరే - నా సఖులీ వ్రజ భామినులూ ॥2॥

చ॥1 చెయి చాచీ చెయి చేర్చీ - కొసలేవేవో గుసగుసలూ

నాపైనీ నీపైనీ - ఓపలేక అల్లిన కథలూ ॥నాపైనీ॥ ॥నను॥

చ॥2 పొద కాసీ నది దాటి - కదిలే వేణురవము వడిలో

నీ గుండె ఎటులాగూ - రాగతరంగిణి పెను సుడిలో ॥నీ గుండె॥ ॥నను॥

చ॥3 తనువులచే పరిమితమౌ - తనయమ్మనీ ఎంచేవారే

తమ గుండె ఇరుకులలో - నలుగుడు వడి నవ్వేవారే ॥నను॥ ॥2॥